# గ్రూపు-1 (2011) ప్రధాన పరీక్షలకు 8,760 మంది అర్హత

గ్రూపు-1 (2011) ప్రధాన పరీక్షలు రాసేందుకు అర్హత సాధించిన వారి జాబితాను, ఇతర సమాచారాన్ని ఏపీపీఎస్సీ.. వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. గత వారం ఈ అభ్యర్థుల జాబితాను ప్రకటించగా పలు అభ్యంతరాలు, విజ్ఞప్తులు వచ్చాయి. వీటిపై పునఃపరిశీలన జరిపిన ఏపీపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్ష జవాబుపత్రాల్ని మూల్యాంకనం చేసిన 'కీ'ని, అభ్యర్థులకు వచ్చిన మార్కులను ప్రకటించింది. 1:50 నిష్పత్తిలో ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితానూ అందుబాటులో ఉంచింది. అలాగే.. తప్పులుదొర్లిన ఆరు ప్రశ్నల్ని తొలగించి మూల్యాంకనం చేసిన తర్వాత అర్హత సాధించిన వారి జాబితానూ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు కమిషన్ ఛైర్మన్ ఉదయ్‌భాస్కర్ తెలిపారు. మొత్తంగా 8,760 మంది ప్రధాన పరీక్షలు రాసేందుకు అర్హత సాధించారు. వీరిలో 196 మంది కొత్త అభ్యర్థులు ఉన్నారు. వీరికి సెప్టెంబరులో ప్రధాన పరీక్షలు నిర్వహించనున్నారు.